క్లుప్తంగా...

నేడు నాచారం డీపీఎస్‌లో సదస్సు

మల్లాపూర్: నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఫౌండేషనల్ లిటరసీ, న్యూ మరాసీ(ఎఫ్ఎల్ఎన్)పై బుధవారం ఉదయం 9.30 గంటలకు సీబీఎస్సీ నేతృత్వంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు డీపీఎస్ పాఠశాల యాజమన్యం పేర్కొంది. ఎన్ఈపీ, జీ-20 థీమ్‌లపై పలువురు వక్తలు ప్రసంగిచన్నునట్లు పేర్కొన్నారు. సదస్సులో పలువురు విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపాల్ సునీతా రావు తెలిపారు.

యోగా, ధ్యానం అలవర్చుకోవాలి



మహాసత్సంగంలో సూర్యపాదస్వామిజీ తదితరులు

హబ్సిగూడ: ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలని స్వామి సూర్యపాద స్వామిజీ అన్నారు. హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన మహష్ ఆధ్వర్యంలో రామంతాపూర్‌లో నిర్వహించిన మహాసత్సంగం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలంటే యోగా అలవాటు మంచిదన్నారు.

ఐటీఐలో చేరేందుకు 19లోపు దరఖాస్తు చేసుకోవాలి

మేడ్చల్: ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలో చేరేందుకు ఈ నెల 19 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. గడువు తేదీని 10 నుంచి 19 వరకు పొడగించినట్లు ఆమె తెలిపారు. ఏడాది కోర్సులైన డీజిల్ మెకానిక్, వెల్డర్, రెండు సంవత్సరాల కోర్సులైన ఫిట్టర్, ఎలక్ట్రిషన్, ఎలక్ట్రానిక్స్ వంటి ట్రేడ్‌లలో చేరేందుకు ఈనెల 19వ తేదీలోపు పదో తరగతి పాసై, 14 సంవత్సరాలు నిండిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సందేహాలు, సలహాల కోసం మేడ్చల్‌లోని ప్రభుత్వ ఐటీఐలో సంప్రదించాలని కోరారు.

కిష్టాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడ్చల్: పట్టణంలోని 4వ వార్డు కిష్టాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ దీపికనర్సింహారెడ్డి కౌన్సిలర్ తుడుం గణేష్‌తో కలిసి ప్రారంభించారు. వార్డు పరిధిలోని బంగారు మైసమ్మగుడి నుంచి రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ పనులకు ఆమె పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇంద్రారెడ్డి వార్డు నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర వర్గ సభ్యులుగా ఘట్‌కేసర్ వాసులు



ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి



ఎంపీటీసీ శోభారాణి

ఘట్‌కేసర్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఘట్‌కేసర్ మండల పరిషత్ అధ్యక్షుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, అంకుషాపూర్ ఎంపీటీసీ కొమ్మిడి శోభారాణి ఎంపికయ్యారు. ఈ మేరకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర చీఫ్ బండి సంజయ్ వారిని ఎంపిక చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. పలువురు వారికి అభినందనలు తెలిపారు.

మేడ్చల్ విద్యుత్ టీమ్‌కు సీఎండీ అభినందనలు

మేడ్చల్: లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రతిభ కనబర్చిన మేడ్చల్ విద్యుత్ సర్కిల్ టీమ్‌ను సంస్థ సీఎండీ ప్రభాకర్‌రావు అభినందించారు. సంస్థ విధించిన టార్గెట్లను మూడేళ్లుగా జీహెచ్ఎంసీ సర్కిళ్లలో మేడ్చల్ సర్కిల్ ప్రథమ స్థానంలో ఉండటంతో ఆయన ఉద్యోగులను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాలన్నారు. సీఎండీని కలిసిన వారిలో డీఈ శ్రీరాం మోహన్, అధికారులు శ్రీనాథ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చక్రవర్తి, నర్సింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, మోహన్ ఉన్నారు.



ప్రశంసాపత్రం అందజేస్తున్న విద్యుత్ శాఖ సీఎండీ ప్రభాకర్‌రావు

మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు

మేడిపల్లి: మహిళల సంక్షేమంలో రాష్ట్రానికి ఎదురు లేదని మంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కమిషనర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సంక్షేమ సంబురాల కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలను తీసుకొచ్చాడన్నారు. సమైక్య పాలనలో ఏనాడైనా సంక్షేమం గురించి ఆలోచించారా అని ప్రశ్నించారు. ప్రతి మనిషిలో, ప్రతి ఇంట్లో సంక్షేమం, సంతోషం చూడాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆకాశంలో సగం కాదు, ఆమే సర్వం అన్నారు. సీఎం కేసీఆర్ సర్కార్ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరు పదుల అవ్వల వరకు కంటికి రెప్పలా కాపాడుతోందన్నారు. వివిధ పథకాలతో దేశంలోనే ఏ ప్రభుత్వం చేయలేని పథకాలు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం అగ్రస్థానంలో నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్‌ను యువత, మహిళా లోకం ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడలో మహిళా కార్పొరేటర్లకు షీల్డులు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి, మేయర్ వెంకట్‌రెడ్డి

మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలి

బోడుప్పల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బొమ్మక్ బాలయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. స్వయం సహాయక లోన్స్, వీధి వ్యాపారుల లోన్ పంపిణీ ద్వారా లబ్ధిపొందిన మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొత్తం 69 మంది పాల్గొనగా వారిలో ఐదుగురిని ఎంపిక చేసి 16వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మేనేజర్ మంజులత, కార్పొరేటర్లు కొత్త శ్రీవిద్యగౌడ్, పులకండ్ల హేమలతారెడ్డి, కాటపల్లి లతారెడ్డి, బొమ్మక్ సుగుణ, దొంతరబోయిన మహేశ్వరి, జక్కల పద్మ, కొత్త చందర్‌గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, భూక్యా సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బోడుప్పల్‌లో మహిళా సంక్షేమ దినోత్సవాల్లో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మిరవిగౌడ్ తదితరులు

మహిళా భవన్ నిర్మించాలి

హబ్సిగూడ: మహిళల కోసం కాప్రా డివిజన్‌లో ఓ మహిళా భవన్ నిర్మించాలని బీఆర్ఎస్ డివిజన్ మహిళా నాయకులు కోరారు. ఈ విషయంపై మంగళవారం ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గరిక బావి సురేఖ, సరిత, సుభద్ర, యాదమ్మ, ధనలక్ష్మి, రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేతో బీఆర్ఎస్ మహిళా నాయకులు

ఆహార భద్రతను అపహాస్యం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి



ఉప్పల్ సివిల్ సప్‌లై కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్: ఆహార భద్రతను అపహాస్యం చేసి పేదోడి హక్కును టీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాసిందని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి ధ్వజమెత్తారు. అర్హులైన పేదలందరికీ ఆహార భద్రత కార్డులు అందజేయడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇందుకు నిరసనగా మంగళవారం ఉప్పల్ సివిల్ సప్‌లై కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం ముట్టడి నిర్వహించారు. కార్యక్రమానికి భారీగా బాధితులు, మహిళలు, నాయకులు హాజరై పెద్దఎత్తున నినాదాలు చేశారు. అధికారుల అలసత్వం, ప్రభుత్వ నిరంకుశ పాలనను ఎండగట్టారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రతి పేద కుటుంబానికి తెల్లకార్డు అందజేసి ప్రతినెలా కార్డుపై 9 రకాల నిత్యావసర వస్తువులను సబ్సిడీతో అందజేస్తామన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో సైతం కార్డుతో ఉచిత వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. పేద ప్రజలను మభ్యపెట్టడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎద్దేవా చేశారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను అందజేయాలని, లేనిపక్షంలో వేలాది మంది బాధితులతో వచ్చి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం టీపీసీసీ సభ్యుడు మేకల శివారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపుగా 30 వేల మంది దరఖాస్తు చేసుకుని పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇలాంటి దుస్థితి ఎప్పుడూ పట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సివిల్ సప్‌లై అధికారి గంప శ్రీనివాస్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ జనరల్ సెక్రటరీ సంజయ్ జైన్, జిల్లా ఎస్సీసెల్ చైర్మన్ పత్తి కుమార్, పార్టీ నాచారం డివిజన్ ఇన్‌చార్జి మేడల మల్లికార్జున్ గౌడ్, సీనియర్ నాయకులు సుధాకర్ శెట్టి, జైనవీన్, గణేష్ నాయక్, నెమలి అనిల్, నీరజారెడ్డి, ఎండీ రఫిక్, సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులోని మట్టిని తరలిస్తున్న వారిపై కేసు

ఘట్‌కేసర్: ఏదులాబాద్ శ్రీలక్ష్మీనారాయణ చెరువులోని మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై ఘట్‌కేసర్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. సీఐ అశోక్‌రెడ్డి వివరాలు ప్రకారం.. మండలంలోని ఏదులాబాద్ శ్రీలక్ష్మీ నారాయణ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి బఫర్ జోన్‌లో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని మండల నీటి పారుదల శాఖ ఏఈ పరమేశ్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారించగా కట్ట యేసురెడ్డి, రవీందర్‌రెడ్డి మట్టిని తరలిస్తున్నారని తేలింది. నీటి పారుదల శాఖ ఏఈ పరమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కీసర: కుందన్‌పల్లి సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పనిచేసే కడమంచి నర్సింహ(38) ఆర్థిక ఇబ్బందులతో సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. కుందన్‌పల్లికి చెందిన మాజీ వార్డు సభ్యుడైన నర్సింహ పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. అప్పులు ఎక్కువై తీర్చే మార్గం లేక వ్యవసాయ పొలంలోని గదిలో తాడుతో ఉరివేసుకున్నాడు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఉప్పల్: ఉప్పల్ భరత్ నగర్‌లో ఓ వ్యక్తి(57) పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు 8వ తేదీన ఉప్పల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీలో ఉంచినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదృశ్యం

జవహర్‌నగర్: ఓ మహిళ అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీనగర్ సిటిజన్ కాలనీలో షేక్ గౌసియా(35) బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆచూకీ లభించపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండోరోజూ కీసర సర్వసభ్య సమావేశం వాయిదా

కీసర: కోరం లేని కారణంగా కీసర మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం రెండోసారి వాయిదా పడింది. వివరాల్లోకి వెళ్లితే మంగళవారం ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రారంభం కాగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, కొన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. వైస్ ఎంపీపీ జె.సత్తిరెడ్డితో పాటు, మిగిలిన ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు ఎవరూ హాజరు కాలేదు. దీంతో సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

అసంపూర్ణంగా నాలా నిర్మాణ పనులు

అల్వాల్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని తిరుమల ఎన్‌క్లేవ్ కమాన్ వద్ద నాలా నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు ప్రారంభించి 4, 5 నెలలు గడుస్తున్నా నేటికీ పూర్తి చేయకపోవడం శోచనీయమని వారు వాపోతున్నారు. కొద్ది రోజుల్లో వర్షాలు కురిసే అవకాశముందని కాలనీ ప్రధాన రహదారి వద్ద కూడా గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిన నాలా నిర్మాణ పనులను పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.



తిరుమల ఎన్‌క్లేవ్ కమాన్ వద్ద అసంపూర్ణంగా నాలా నిర్మాణ పనులు

విద్యార్థుల మధ్య గొడవ

శామీర్‌పేట్: కళాశాల విద్యార్థుల మధ్య గొడవలో బయటి వ్యక్తులు తలదూర్చడంతో పెద్దగొడవగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. తూంకుంట మున్సిపాలిటీలోని విశ్వవిశ్వాని కళాశాలలో చదువుతున్న ధీరజ్, అదే కళాశాలలో చదువున్న చరణ్‌తో మాట్లాడుతున్నాడు. అదే సమయంలో మరో విద్యార్థి వివేక్ అక్కడికి వచ్చి చరణ్‌ను తీసుకెళ్తుండగా బాధితుడు ధీరజ్ అడ్డుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. విషయం తెలుసుకున్న యశ్వంత్, శశి, వివేక్, విఘ్నేష్ అనే విద్యార్థులతో పాటు సుమారు 30 మంది బయటి వ్యక్తులు కొట్టుకున్నారు. లాలూగౌడ్ అనే వ్యక్తి ధీరజ్ తలపై ఇటుకతో దాడి చేయగా తీలకు తీవ్రగాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ



శామీర్‌పేట్: వినియోగదారుల ఫోరం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. మంగళవారం మేడ్చల్ మండలం పూడూరు గ్రామ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణం వద్ద వినియోగదారుల ఫోరం సమావేశం నిర్వహించారు. అనంతరం మేడ్చల్ జిల్లా వినియోగదారుల ఫోరం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా దేవరయంజాల్‌కు చెందిన లక్ష్మీనారాయణను నియమించారు. ఈ మేరకు జాతీయ కన్వీనర్ సింబల్ రాథోడ్ నియామకపత్రాన్ని అందజేశారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి



హెచ్‌బీకాలనీలో ప్రభుత్వ పాఠశాలను సందర్శిస్తున్న బండారి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని బీఎల్ఆర్ ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన హెచ్‌బీకాలనీలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో వసతులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలతో పాటు పాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు నష్టపోతున్న విషయాన్ని హెచ్ఎం శ్రీనివాస్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన బీఎల్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయుడిని నియమిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలో వసతులను కూడా కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి, వెంకన్నగౌడ్, మల్లేష్‌గౌడ్, దూసరి నవీన్‌గౌడ్ చారి, నరసింహ, కుమార్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

జాబితాలో ఓటర్ల పేర్లు గల్లంతు

మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు

గౌతంనగర్: ఓటర్ జాబితాలో అందరి పేర్లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు అన్నారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్-96లో రానున్న ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితా, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికీ తిరుగుతూ జాబితాలో పేర్లు, ఇతర మార్పులు చేర్పులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా తయారైన ఓటర్ జాబితాలో చాలావరకు ఓటర్ల పేర్లు లేవన్నారు. 40 సంవత్సరాలుగా స్థానికంగా ఉంటూ టాక్స్‌లు కడుతున్న వారి పేర్లు జాబితాలో కనిపించడం లేదన్నారు. రానున్న రోజుల్లో మహా జనసంపర్క్ అభియాన్ కింద మల్కాజిగిరిలోని అన్ని డివిజన్లలో బూత్‌స్థాయిలో ఓటర్ వెరిఫికేషన్ చేపడతామన్నారు. ఇప్పటికైనా అధికారులు ఓటర్ జాబితాలో అర్హులైన వారి పేర్లు నమోదు చేసి జాబితాను తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు ఆర్‌కే.శ్రీనివాస్, సదానంద్‌గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, గణ, వాసంశెట్టి శ్రీనివాస్, మాశెట్టి అనిల్ గుప్తా, బండారి రవి, బాలసుబ్రహ్మణ్యం, ప్రకాష్, వెంకట్ యాదవ్, వెంకటకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



గౌతంనగర్‌లో ఓటర్ జాబితా వెరిఫికేషన్‌లో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

ఏఎస్ఐ భారతికి ఉత్తమ మహిళా పోలీస్ అవార్డు



మంత్రి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న భారతి

ఉప్పల్: ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ భారతి ఉత్తమ మహిళా పోలీస్ అవార్డును మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సరూర్‌నగర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెకు ఈ అవార్డును అందజేశారు. పోలీస్ శాఖలో ఆమె సేవలను గుర్తించిన అధికారులు అవార్డును అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తదితరులు ఉన్నారు.

యువతి వివాహానికి బీఎల్ఆర్ ఆర్థిక చేయూత

కుషాయిగూడ: మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ నవోదయనగర్ కాలనీకి చెందిన గంధం సత్యనారాయణ, స్వర్ణలత కూతురు సంగీత వివాహానికి బీఎల్ఆర్ ట్రస్టు చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక చేయూతనందించారు. బీఎల్ఆర్ ఆదేశాల మేరకు మంగళవారం ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి పెళ్లికూతురుకు రూ.10 వేలు అందజేశారు. సామాజిక సేవాభావనతోనే ఉప్పల్ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అశోక్, సత్యనారాయణ, శ్రీను, మనీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



పెళ్లి కూతురుకు ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి

బీఎల్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ జమ్మిగడ్డ భరత్‌నగర్ కాలనీకి చెందిన విద్యార్థిని వైష్ణవి ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి తన ట్రస్ట్ ప్రతినిధుల ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఎల్ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో నేమూరి మహేష్‌గౌడ్, బీఆర్ఎస్ నేతలు షేర్ మణెమ్మ, శ్రీనివాస్, నర్సింహ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైద్యరంగం ప్రగతిని వివరించండి

జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్

సాక్షి, మేడ్చల్ జిల్లా: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవాన్ని మేడ్చల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో వైద్య రంగంలో నూతనంగా వచ్చిన సేవలను వివరించాలని ఆయన సూచించారు. కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులతో పాటు వైద్యారోగ్య శాఖ సిబ్బంది, నూతన మెడికల్, నర్సింగ్, పారామెడికల్ కాలేజీల విద్యార్థులను ఆహ్వానించి పెద్ద ఎత్తున సభ నిర్వహించాలన్నారు. ఇందులో రాష్ట్రం ఏర్పడక ముందు నాటి పరిస్థితులను.. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రస్తుతం వైద్యారోగ్య రంగంలో సాధించిన ప్రగతిని తెలియజేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీలు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు, కంటి వెలుగు, న్యూట్రీషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు, ఎంసీహెచ్‌లు, మాతా శిశు సంరక్షణ సేవలు, పెరిగిన మౌలిక వసతులు వంటి పూర్తి సమాచారాన్ని అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్‌కు సూచించారు. ఉత్తమ ఏఎన్ఎం, ఉత్తమ స్టాఫ్ నర్స్, ఉత్తమ ల్యాబ్ టెక్నిషియన్, ఉత్తమ డాక్టర్లను అవార్డులతో సత్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

మోడల్ సిటీగా జవహర్‌నగర్



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న మేయర్ కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని బీజేఆర్‌నగర్ 6వ డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ పనులను మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్ పల్లపు రవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారన్నారు. జవహర్‌నగర్‌లోని ప్రతి డివిజన్‌లో రూ.కోటికి పైగా అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. జవహర్‌నగర్‌ను మోడల్ సిటీగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు పల్లపు ఉపేంద్ర, నాయకులు ప్రశాంత్, ధనలక్ష్మి, కళావతి, లక్ష్మీ, జయమ్మ, సావిత్రి, వాణి, రవీందర్‌గౌడ్, నర్సింహ, శ్రీహరియాదవ్, శంకర్ పాల్గొన్నారు.